మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 3 ఏప్రిల్ 2025 పేజీలు 8

## ఎస్‌ఎల్‌బిసి టన్నల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించిన మంత్రి పొంగులేటి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బిసి తన్నెల్‌ను బుధవారం ఉదయం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయక చర్యలను పరిశీలించారు. ఎస్ఎల్బిసి ప్రమాద ఘటన నమూనా టన్నెల్ బోరింగ్ మిషన్ ద్వారా ప్రమాద వివరాలను మంత్రికి ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు ఎస్టీఆర్ ఎఫ్ బృందాలతో చర్చించారు. అంత చిక్కని ఆరుగురు సిబ్బంది మృత దేహాలపై వారికోసం కొనసాగుతున్న సహాయక చర్లపై అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.

# నిధులు కేంద్రానివి.. సోకులు రాష్ట్రానివి..



- 5 కిలోలు కేంద్రానివి,1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా
- రేషన్ బియ్యం పంపిణీ పై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం
- బీజేపి జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** అత్త సొమ్ము అల్లుడి దానం అన్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఓ సంబరంగా నిర్వహిస్తూ వాడవాడల కాంగ్రెస్ నేతలు,ప్రజా ప్రతినిధులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిండం పై బీజేపీ జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అద్భుత పథకంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో వారు ఆ ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.

మిగతా 2లో

## పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వం చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని వీరన్న పేట, కిసాన్ నగర్ (బండ్ల గేరి), చౌకధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో గత ప్రభుత్వం పేదలకు నిత్యవసర సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని, చౌక ధర దుకాణాల్లో అన్ని సరుకులు పంపిణీ ఎత్తివేసి కేవలం దొడ్డు బియ్యానికి మాత్రమే పంపిణీ చేశారని ఆయన విమర్శించారు. పదేళ్ల గత ప్రభుత్వ పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు ప్రజా ప్రభుత్వం మరికొన్ని సరుకులు పేదలకు అందించేలా ప్రయత్నిస్తోంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఒక విప్లవాత్మక కార్యక్రమంగా నిర్వహిస్తుందని, ఎటువంటి అవకతవకలు జరగకుండా,

మిగతా 2లో

### దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు

## సన్నబియ్యం ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్

- ప్రభుత్వము ఏర్పడ్డా తర్వాత నెల్లికొండి గ్రామానికి రూ 21 కోట్లతో అభివృద్ధి చేశాం
- నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యేను ఆశీర్వదించి అండగా ఉండండి
- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** దేశంలోనే రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వము కాంగ్రెస్ అన్నారు బుధవారము మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో ఏఐసీసీ పిలుపుమేరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు అనంతరము రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరంలోనే నెల్లికొండి గ్రామానికి రూపాయలు 21 కోట్లతో అభివృద్ధి చేసి చూపించామని ఆయన తెలిపారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. అన్నారు దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఒక్క నెల్లికొండి గ్రామంలోనే రైతులకు 1కోటి 83లక్షల96190 రూపాయల రుణమాఫీ చేసాం. 321 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 372 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్ ఇస్తున్నాము. 54 మంది రైతులకు 11 లక్షల 60 వేల రూపాయల వరి పంటకు సంబంధించిన బోనస్ చెల్లింపులు చేశాము, 820 రైతులకు 98 లక్షల రూపాయల రైతు భరోసా వారి అకౌంట్ లలో వేశాం, 216 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల

మిగతా 2లో

## సన్నబియ్యం అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

- ప్రజా పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఘనపూర్ మండలంలోని 3వ నెంబర్ చౌక ధర దుకాణంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి వనపర్తి జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ . 5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని

మిగతా 2లో

## నిధులు కేంద్రానివి, సోకులు రాష్ట్రానివి

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు సొమ్మొకడిది.. సోకొకడిది అన్నట్లు కాంగ్రెస్ పార్టీ వ్యవహారం నడుస్తుందని, పేద ప్రజలకు ఇచ్చే 6 కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో మాత్రమే ఇస్తూ ప్రచారం చేయడంపై మండిపడ్డారు. కరోనా సమయం నుంచి కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది.కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్లు,మంత్రులు, ఎమ్మెల్యేలు ,కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ బియ్యం పథకం కోసం కేంద్ర ప్రభుత్వం 10వేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చేసే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పదివేల కోట్లు భరిస్తుందని అబద్ధాలకు అదుపు లేకుండా సీఎం బహిరంగ సభలలో చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజా సంక్షేమానికి అప్పులే పుట్టట్లేదు,ఖజానా ఖాళీ అయిందని రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సన్న బియ్యానికి నిధులెక్కడివి అని బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాపాలనంటూ డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నేతలు తాము ఇచ్చిన ఎన్నికల హామీలు కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళా భృతి , సంపూర్ణంకాని రుణ మాఫీ,రైతు భరోసా, వృద్ధులకు పింఛన్లు పెంచక, కౌలు రైతుల భృతి , అన్ని పథకాలు పక్కకు పెట్టి, అత్త సొమ్ము అల్లుడు దానం అన్న చందంగా కాంగ్రెస్ సర్కార్ అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిందని వాపోయారు. త్వరలోనే భారతీయ జనతా పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే కుట్రలను తిప్పి కొడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని,ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తామన్ని వారు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందన్ని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలు అమలు చేయాలని బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు డిమాండ్ చేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం కోసం ఏర్పాట్లు



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని నిజాంబాద్ గ్రామంలో వెలసిన శ్రీ రామ పాదాన్ని గ్రామానికి చెందిన చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం సభ్యులు వెలుగులోకి తీసుకు వచ్చి గత సంవత్సరం అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం రోజు పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీ రామ నవమినాడు గ్రామస్తులందరి సహకారంతో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. తదనంతరం గ్రామానికి చెందిన దాత ఖానాపురం భాస్కర్ సహకారంతో గుడి నిర్మాణం కూడా మొదలు పెట్టారని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. తిరిగి ఈ సంవత్సరం శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడానికి గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## జమల్ పూర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** ఉన్న జమల్‌పూర్ గ్రామపంచాయతీలోని నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు గ్రామ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,7లక్షల40 వేలు ఎంపీ నిధుల నుంచి సిసి రోడ్డు నిర్మాణం కోసం మంజూరయ్యాయని వారు తెలియజేశారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ డీకే అరుణకు గ్రామ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిజెపి గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్, నాయకులు శివకుమార్ గౌడ్, కృష్ణ య్య గౌడ్, రాఘవేందర్ గౌడ్ ,హర్షవర్ధన్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)



ప్రజలకు సన్న బియ్యం పంపిణీ ఖచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రైతులు సన్న వడ్లు పండించే విధంగా వారిని ఒప్పించి, కోట్ల రూపాయలు వారికి బోనస్ గా అందించి, ఈరోజు పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అలాగే మన పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ హాస్టల్స్ లో , పాఠశాల లో కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం మొత్తం 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందని, 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించినట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పేదలకు సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఉగాది నుండి సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా కార్డ్ దారులకు సరఫరా చేస్తామన్న హామీ మేరకు సన్నం బియ్యం పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినట్లు,ఈ రోజు బుధవారం మహబూబ్ నగర్ నియోజకవర్గం లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం వీరన్న పేటలో ప్రారంభించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు రేషన్ షాప్ ల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ ని చేయడం జరిగిందని,దొడ్డు బియ్యం ను రక రకాలుగా వాడు కోవటం జరిగిందని తెలిపారు. పేదలకు రేషన్ షాపుల ద్వారా పోషక విలువలు గల సన్నం బియ్యం పంపిణీ పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కార్డ్ దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని కుటుంబాలకు, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు.జిల్లాలో ప్రతి మండలం లో ఒక గ్రామం లో 13 వేల కొత్త కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి వెరిఫికేషన్ చేసి రేషన్ కార్డు లు మంజూరు చేయడం జరుగుతుందని,కొత్త కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కొత్త గా మంజూరు చేసిన వాటిని కలుపుకొని 2 లక్షల 44 వేల 678 మంది కార్డ్ లు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీకి 5228 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు చేసినట్లు తెలిపారు.వీరన్న పేట లో 1000 మంది కార్డ్ దారులకు చౌకధర దుకాణం 19 ద్వారా 168 క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.సన్న బియ్యం పంపిణీ లో తూకం లో గాని,నాణ్యత లో గాని ఎటువంటి ఫిర్యాదు వచ్చినా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)



రూపాయల రుణమాఫీ చేశాం. బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించాం... అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 11000 టీచర్ ఉద్యోగాలు మొత్తంగా 58000 వేల ఉద్యోగాలు ఇచ్చాము. మీ గ్రామానికి కూత వేటు దూరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుంది. పల్లమర్రి వద్ద 100 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఐటిఐ, ఏ టి సి ఏర్పాటు కాబోతుంది అన్నారు ప్రభుత్వం ఏర్పడ సంవత్సర కాలంలోనే నెల్లికొండి గ్రామంలో 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. మాజీ ఎమ్మెల్యే అక్రమంగా ఆర్జన ధేయంగా పనిచేశాడు, కేవలం నియోజకవర్గంలోనే 450 ఎకరాల భూములు కొన్నాడు, వేల కోట్ల రూపాయలు దోచుకున్నాడు, కానీ నెల్లికొండి గ్రామానికి మాజీ ఎమ్మెల్యే చేసిందేమీ లేదన్నారు గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్న,నన్ను ఆశీర్వదించి అండగా ఉండండి అని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి ఎంపీడీవో సుధాకర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల గిర్దవర్ తిరుపతయ్య మాజీ సర్పంచ్ వెంకటేష్ దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు కొట్టెం శివకుమార్ ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి రఘుపతి రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణ కుమార్ రెడ్డి దామోదర్ తదితరులు పాల్గొన్నారు

## సన్నబియ్యం అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)



ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందనీ తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయినప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్దమందడి మండలంలోని ఒకటవ నెంబర్ రేషన్ షాపు, వనపర్తి మున్సిపాలిటీలోని 1,9,20వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో , గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు శాసన సభ్యుల వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం : ఆర్టీసీ ఆర్ఎం సంతోష్ కుమార్




**పాలమూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ పి.సంతోష్ కుమార్ అన్నారు.బుధవారం స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రధానంగా విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించి,డాక్టర్ ను పూర్తి అందుబాటులో ఉంచామని,వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి,మందులు సరఫరాల కొరత లేకుండా చేశామన్నారు.విశ్రాంత ఉద్యోగుల బకాయిలను సంస్థ ఎండి కి నివేదికలు పంపి పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు.జీవితకాలపు ఉచిత ప్రయాణ బస్ పాస్ జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారిస్తామన్నారు.విశ్రాంత ఉద్యోగుల ఏ సమస్యా వచ్చిన మొదటి ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు అధ్యక్షుడు రాజసింహుడు మాట్లాడుతూ,సర్వీసులో ఉండి చనిపోయిన ఉద్యోగస్తుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,2022 ఏప్రిల్ నుండి రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలు,2017 పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో జిబి పాల్,భగవంతు,శ్రీనివాస్ రెడ్డి,ఆర్.నారాయణ,సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతి రావు,కార్యదర్శి నాగభూషణం,లలితమ్మ,బుచ్చన్న,వెంకటయ్య పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించండి

## - నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు మధ్యల అర్జున్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ఉద్యమ నిరుద్యోగ కార్మికులకు సామాజిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని కళాకారుల బృందం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు మద్దెల అర్జున్ రాష్ట్ర కమిటీ నిలుపుమేరకు బుధవారం డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని పెట్టడం జరిగింది కానీ ఇప్పటివరకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు అసెంబ్లీ సమావేశంలో డాక్టర్ హరీష్ బాబు మాట్లాడడం జరిగిందని అదేవిధంగా శాసనమండలిలో మెదక్ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి మాట్లాడడం జరిగింది అయినా కూడా ప్రభుత్వం ఇచ్చిన మాటనెరవేర్చలేక పోతుంది నిరుద్యోగ కళాకారులు ఉపాధి లేక ఉద్యోగాలు లేక కళాకారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కావున నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకొని సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు కళాకారుల కొరకు అసెంబ్లీలో శాసనమండలి లో మాట్లాడిన హరీష్ బాబుకు షేర్ సుభాష్ రెడ్డి కినాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మధ్యల అర్జున్ ఆధ్వర్యంలో నిరుద్యోగ కళాకారుల కళాకారుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొప్పల్లి రామచందర్ కొడిదల శ్రవణ్ కుమార్ బొప్పల్లి సుల్తాన్ నడిగడ్డ రామకృష్ణ పాపకల్లు మహేష్ సాయిరాం తదితరులున్నారు

# మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలి

## - మాతృభూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రమాకాంత్



**లింగాల, మేజర్ న్యూస్:** మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగినప్పుడే సమాజం అన్ని రంగాల్లో ముందుంటుందని మాతృభూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రమాకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన లింగాలలో మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ద్వారా కొనసాగుతున్న ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వలాంభణ సాధించడానికి చేయూతనిస్తూ గత పది సంవత్సరాలుగా యువతుల , మహిళలు కోసం టైలరింగ్, ఎంబ్రాయిడరీ, అగర్బత్తి మేకింగ్, కంప్యూటర్ వెదురు హస్తకళ నైపుణ్యం సాధించడానికి తమ సంస్థ ఉచిత శిక్షణ అందజేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ రోజుల్లో ఫ్యాషన్ డిజైన్ కోర్సు కు చాలా ప్రాధాన్యత ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 45 రోజుల శిక్షణ ఈ నెల 4వ తేదితో ముగుస్తుందని తెలిపారు. ముగింపు వేడుకల్లో శిక్షణ పొందిన వారికి గుర్తింపు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ చాపల అనిత మహిళలు పాల్గొన్నారు.

# అడ్డాకులలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** ఏఐసీసీ ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర శాసనసభ్యుడు జి మధుసూదన్ రెడ్డి సూచనలతో మండల కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామ వీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శకుంతల, మదనపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి. శేఖర్ రెడ్డి, దశరథ్ రెడ్డి ఇ. రాములు వేగనాథ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 వేల నుండి 4 లక్షల రూపాయల సహాయం

## - ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు ఏప్రిల్ 14 చివరి తేది - జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి శంకరాచారి

**మహబూబ్‌నగర్ ,మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.శంకరా చారి తెలిపారు. ఈ పథకం కింద, మహబూబ్ నగర్ జిల్లాలోని మైనారిటీ నిరుద్యోగ యువత ఆన్‌లైన్ దరఖాస్తులను ఏప్రిల్ 14 లోగా సమర్పించాలని కోరారు. స్వయం ఉపాధి పథకం కింద రేషన్‌కార్డుకు ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సహాయం అందించబడుతుంది. ఈ పథకం కింద, వ్యవసాయేతర రంగాల అభ్యర్థుల అర్హత వయస్సు 1 జూలై 2025 వరకు 21 నుండి 55 సంవత్సరాలు కలిగి ఉండాలని, వ్యవసాయ అనుబంధాల రంగాలకు,21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి వార్షికాదాయం రూ.1.50 లక్షలకు మించరాదని, పట్టణ ప్రాంతాల వారి ఆదాయం రూ.2.00 లక్షలకు మించకూడదని సూచించారు. పథకం వివరాలను తెలియజేస్తూ, 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ ఉంటుందని, 90% సబ్సిడీ మరియు లక్ష రూపాయలకు 10% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. 80% సబ్సిడీ మరియు 20% బ్యాంకు రుణం 2 లక్షల రూపాయల వరకు, 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ 70% సబ్సిడీ మరియు 30% బ్యాంకు రుణం. ఈ పథకానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కాస్ట్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ తప్పనిసరి అని ప్రకటించామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. ఇచ్చిన వెబ్ పోర్టల్ %ాదీవీమీ% ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపయోగించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించిన తర్వాత, హార్డ్ కాపీని ఎంపీడీఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. మైనారిటీ ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ, నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులైన, సిద్ధంగా ఉన్న నిరుద్యోగ యువకులు తమ దరఖాస్తులను ఏప్రిల్ 14 వ తేదీ లోగా https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో సమర్పించి ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

## - అదనపు కలెక్టర్ పి అమరేందర్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20 నుంచి 26 వరకు జరగబోయే తెలంగాణ సార్వత్రిక ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం అదనపు కలెక్టర్ పి అమరేందర్ తన ఛాంబర్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో మొత్తం ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేశామని, ఓపెన్ స్కూల్ ఎస్‌-ఎస్‌సీకి సంబంధించి 4 సెంటర్లలో 404 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ 4 సెంటర్లలో 736 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 1 పరీక్షా కేంద్రంలో 307 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను ఆయా మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సాధారణంగా అన్ని పరీక్షల మాదిరిగానే సార్వత్రిక పరీక్షలకు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని, అధికారులందరూ తప్పనిసరిగా పరీక్షల నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 26వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 నుండి 12 మధ్యాహ్నం వరకు పదోవతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఇంటర్మీడియట్ రెండోవ సంవత్సరం విద్యార్థుల థియరీ పరీక్షల తరువాత, ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుండి మే 3, 2025 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివకుమార్, ఆయా మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలు సాధించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మంచి ఫలితాలు సాధించాలని, నీట్, ఎంసెట్ క్రాష్ కోర్స్ లో చేరిన విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల లో ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో నీట్ మరియు ఎంసెట్ క్రాష్ కోర్స్ ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదని, ఏదైనా అనుకుంటే సాధించి తీరుతారని ఆయన చెప్పారు. ఒకప్పుడు మహబూబ్ నగర్ వలసల జిల్లాగా గుర్తింపు పొందిందని, కానీ, మహబూబ్ నగర్ చదువుల తల్లి సరస్వతీ నిలయమని అదే విషయాన్ని మనం ప్రపంచానికి పరిచయం చేయడమే మన లక్ష్యం అని ఆయన చెప్పారు. మీకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఎన్ని కష్టాలు ఉన్నా రెండు నెలల పాటు ఈ క్రాష్ కోర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని , నిష్ణార్తులైన అధ్యాపకులు పర్యవేక్షణలో వారు బోధించే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని మీకు నచ్చిన ఏదేని ఒక ప్రొఫెషనల్ కోర్సులో సీటును సంపాదించుకుని మీరు జీవితంలో స్థిరపడాలన్నదే మా ఆశయం అని ఆయన స్పష్టం చేశారు. మంచి లక్ష్యం పెట్టుకుని రెండు నెలల పాటు హాస్టల్ లో ఉంటూ చదువుకోవడానికి మీ తల్లిదండ్రులను సైతం ఒప్పించి వచ్చారని , మీరు ఏ ఉద్దేశంతో అయితే ఇక్కడ వచ్చి చదువుకుంటున్నారో, ఆ లక్ష్యం సఫలం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. మీకు కావల్సిన అన్ని వసతులు సౌకర్యాలు కల్పించడానికి నేను సిద్ధంగా ఉన్నానని , మీరు నీట్ మరియు ఎప్సెట్ లలో మంచి ర్యాంకు సాధించాలని , మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని వారికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, గుండా మనోహర్, అనిల్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగ పరుచుకోవాలి

## - ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలి - అడిషనల్ డిఆర్డీవో రాజేశ్వరి



**లింగాల, మేజర్ న్యూస్ :** వలసల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఉపాధి హామీ పనులను సద్వినియోగ పరుచుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చె విధంగా ప్రతి ఒక్క కృషి చేయాలని అడిషనల్ డీఆర్‌డీవో రాజేశ్వరి అన్నారు. బుధవారం సురాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని మాడాపూర్ గ్రామ శివారులో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన భూమి అభివృద్ధి పనులను పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలకు స్థానికంగా ఉపాధి కల్పనలో భాగంగా నిర్వహించే ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. ప్రతి వ్యక్తి తమ రోజువారి కూలీ రూ. 307 వచ్చే విధంగా పనులు చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని, ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలు హాజరు అయ్యేవిధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులకు హాజరయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వేసవి కాలం పగటి ఉష్ణోగ్రత తీవ్రతను దృష్ట్యా రక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపే పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలకు కనీస సౌకర్యం కల్పించాలన్నారు. ఈజీఎస్ ఏపిఓ ఇమామ్ అలీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహావిష్కరణ సమీక్షా సమావేశం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఏప్రిల్ 9న మహత్మ జోత్యిరావు పూలే జయంతి పురస్కరించుకొని విగ్రహా ఆవిష్కరణ చేపట్టేందుకు చేపట్టాల్సిన కార్యచరణపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు విగ్రహా అవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజేఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చేయనంత గొప్పగా మహానీయుడు పూలే విగ్రహా ఆవిష్కరణకు తమ వంతు సహాయ సహాకారాలు ఉంటాయని ముక్తకంఠంతో తెలిపారు. పలువురికి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, బీసీ నాయకులు గంగనమోని కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రాజు గౌడ్, వెంకటస్వామి, భగవంత్ గౌడ్, సత్యశీల సాగర్, బంగారి పర్వతాలు, గంగనమోని తిరుపతయ్య, సుధాకర్, నారాయణచారి, శంకర్ గౌడ్, దళిత సంఘాల నాయకులు గూట విజయ్, వ హేందర్, దశరథం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, ముడావత్ రాము నాయక్. వాల్యానాయక్, గంగనమోని శివ, కంపిండ్ల శేఖర్, నరసింహ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## సిపిఎం ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** సిపిఎం ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ చిలుక బాల్ రెడ్డి పిలుపునిచ్చారు. తమిళనాడులోని మధురై నగరంలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ సిపిఎం పార్టీ కార్యాలయం ముందు బాల్ రెడ్డి పార్టీ జెండా ను ఆవిష్కరించారు, అనంత పార్టీ సీనియర్ నాయకులు ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కెవి (కె.వెంకటేశ్వర్లు) పాల్గొని ప్రసంగించారు. సిపిఎం పార్టీ ఆల్ ఇండియా మహాసభలు ఈనెల 2 నుండి ప్రారంభమవుతున్నాయన్నారు, మహాసభల్లో రైతులు, కార్మికులు, పేదలు అభ్యున్నతి కోసం కీలక నిర్ణయాలు చేయడం జరుగుతుందన్నారు, నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టటానికి మహాసభల్లో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు, రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం చేయడానికి మహాసభలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు, రైతుసంఘం నాయకులు కిషోర్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, కల్వకుర్తి విజయ్ ,సిఐటియు నాయకులు మల్లేష్ కెవిపిఎస్ నాయకులు చంద్రయ్య, కళాకారులు సౌజన్య, మానస, అర్చన, రాము, భద్రి, పరశురామ్ తదితరులు ఉన్నారు.

## పోమాలలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామపంచాయతీలో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం,అండర్ డ్రైనేజ్ పనులను మాజీ డిసిసి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్యలతో కలసి బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ చంద్,మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ, సుధాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, కొల్లి నరసింహులు, సిర్ప సత్యం, ఎరుకలి రాము, ఎల్ హెచ్ పీఎస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి మంగేష్ నాయక్, శంకర్ నాయక్, నరేష్, బంక ఆంజనేయులు, బంక వెంకటయ్య, రాజశేఖర్, మచ్చేందర్, రఘునందన్ రెడ్డి, హరగణపతి, మల్లికార్జున్, కృష్ణయ్య, ప్రభాకర్, ఆంజనేయులు, లక్ష్మణ్, యాదయ్య, రాములు, గోపాల్ యాదవ్, ఆంజనేయులు, రాజు నాయక్, శ్రావణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత సర్వాయి పాపన్న గౌడ్ - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** స్ఫూర్తి ప్రదాత సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్థంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని పద్మావతి కాలనీ లోని గ్రీన్ ఫీల్డ్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సామాన్యుడు కూడా సంకల్పం ఉంటే చక్రవర్తి కావచ్చు అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తులను ఎదిరించి రుజువు చేశారని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు - డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశాయని డిఇఓ తెలిపారు. ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు కి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారని విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఏ చిన్న ఘటన కూడా జరగకుండా జిల్లాలో జాగ్రత్తలు పాటించిన చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులు,ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ అధికారులందరిని డిఇఓ అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. బుధవారం జరిగిన చివరి సోషల్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా నిర్వచించిన 60 పరీక్షా కేంద్రాల్లో 10,555 మంది విద్యార్థులకు గాను 10,529 మంది విద్యార్థులు నేటి సాంఘిక శాస్త్రం పరీక్షకు హాజరయ్యారని, 26 మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని,99.75% హాజరు శాతం నమోదయిందని డీఈవో తెలిపారు. గత నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి అమరేందర్, వివిధ శాఖల అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షలు సజావుగా జరిగేలా సూచనలు అందజేశారని, వారి సూచనల మేరకు పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించడం జరిగిందని ఈ సందర్భంగా డిఇఓ తెలిపారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వేలం వెంటనే ఆపాలని నిరసన




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వేలం వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములైన ఏ ప్రభుత్వ భూములైన అవి ప్రజల ఆస్తులని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని అన్నారు. ప్రజాధనాన్ని కాపాడమని అడిగితే ఎస్ఎఫ్ఐ, సిపిఎం నాయకులని అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ఈ రాష్ట్ర ప్రజలకు లేదా అని ఆయన అన్నారు, అక్రమ అరెస్టులు, అక్రమాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పరశురాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జగన్, కల్వకుర్తి విజయ్, అర్చన, సౌజన్య, మానస, రాము, పరశురామ్, తదితరులు ఉన్నారు.

## వికలాంగుల సంక్షేమానికి పాటుపడతా -తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టియూసి కార్యదర్శి బంగారి పర్వతాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** జిల్లాలోని వికలాంగుల సంక్షేమం కోసం పాటుపడతానని తెలుగు రాష్ట్రాల ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బంగారు పర్వతాలు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా వికలాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఐఎన్టీయూసీ తెలుగు రాష్ట్రల కార్యదర్శి, డిసిసి ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికలాంగుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బంగారి పర్వతాలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ అందించే సంక్షేమ ఫలాలు అందేందుకు పాటుపడుతున్నాడని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఉన్నత స్థాయికి వెళికి పేదలకు మరిన్ని సేవలందించి కలకాలం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె రాములు, నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ మెంబర్ వాల్య నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దుల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మిద్దె శ్రీనివాసులు, మహాదేవుని పెట్ ఉపసర్పంచ్ బాలపీరు, పాలెం ఉపసర్పంచ్ చిక్కోంద్రా రాములు, అంజద్, తవ్విక్, అజ్జు, మిద్దె కురుమయ్య, రామకృష్ణ, కురుమయ్య, బాలయ్య, రాజ్ కుమార్, పర్వతాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్గర పరుశ రాములు, వికలాంగుల మండల అధ్యక్షుడు ఎద్దుల వెంకటస్వామి, జిల్లా కోశాధికారి వద్దేమాన్ రాజు, మరియు సభ్యులు నిరంజన్ యాదవ్, శ్రీదేవి, కలమ్మ, సరిత, రామ్మోహన్, వట్టెం ఆంజనేయులు, అంజన్ రెడ్డి, వెలుగొండ శివయ్య, వద్దేమాన్ నాగయ్య, ఎండి సల్మాన్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఆలోచన ఆదర్శనీయం.. : ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలకు పుట్టినరోజు వేడుకలు



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రకృతి సమతుల్యత ను కాపాడటంలో కీలకపాత్ర వహించే మొక్కలను కాపాడటమే కాకుండా వాటికి విద్యార్థులు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆదర్శనీయమని యంగ్ ఎర్త్ లీడర్ సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు.బుధవారం కోస్గి మండలం ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలకు పుట్టినరోజు.. అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఏడాది గ్రామంలోని నర్సరీలో మిగిలిపోయిన మొక్కలు వృధా కాకుండా విద్యార్థులు పాఠశాల ఆవరణలో నాటి మండువేసవిలో సైతం ప్రాణపదంగా చూసుకుని నీరందించి రక్షించడం హర్షణీయమని అన్నారు. 40 పైగా మొక్కలు విద్యార్థుల సంరక్షణ లో చక్కగా ఎదగడం అభినందనీయమని విద్యార్థుల కృషిని కొనియాడారు. ఎర్త్ క్లబ్ పనితీరును ప్రశంసిస్తూ ఎర్త్ లీడర్స్ కు అభినందనలు తెలిపారు. మొక్కలకు పూజలు నిర్వహించి హరతులు పట్టి సంప్రదాయబద్దంగా పుట్టినరోజు వేడుకలు జరిపారు. వృక్షాలుగా ఎదిగే వరకు శ్రద్ద వహిస్తామని పాఠశాలను హరిత ప్రాంగణంగా మారుస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య ఉపాధ్యాయులు బాలకృష్ణ, పుల్లప్ప, ఉపేందర్, మాధవరెడ్డి, శశిధర్, రాజశేఖర్,శకుంతల,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల హక్కుల సాధనకు పాటుపడాలి



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ లోని యాదవుల హక్కుల పరిరక్షణకు యాదవ సోదరులు అందరూ కృషి చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ అన్నారు.బుధవారం కోస్గి పట్టణంలోని ఏ బి కె ఫంక్షన్ హాల్లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములు యాదవ్ గారికి యుద్ధ నౌక అవార్డు వచ్చిన సందర్భంగా జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మేకల రాములు యాదవ్ కు సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవులు తమ హక్కుల సాధనకు పోరాటం చేయాలని అన్నారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వం యాదవులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా గత నాలుగు సంవత్సరాల నుండి కొనసాగుతున్న గొల్ల నర్సింలు యాదవ్ కు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అదేవిధంగా నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా గుర్రం హనుమంతు యాదవ్‌లకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ ఇ ఏం టీ డే వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా దేశవ్యాప్తంగా ఏప్రిల్ 2న "నేషనల్ ఇఎంటీ డే కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు ప్రమాద బాధితులని హాస్పిటల్ చేర్చేలోపు అంబులెన్స్ గోల్డెన్ అవర్స్ లోనే ప్రమాద బాధితుడికి ప్రథమ చికిత్స చేస్తూ, ఎన్నెన్నో విలువను క్షతగాత్రుల ప్రాణాలు కాపాడుతున్నందుకు గాను ప్రభుత్వం ఈ వేడుకలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహిస్తుంది ప్రధానంగా ఈఎంటి లు గర్భిణీ స్త్రీలు, పాముకాటు బాధితులు, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర మెడికల్ ఎమర్జెన్సీ ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో 24 గంటలు అందుబాటులో ఉంది ఉండి వారి యొక్క విలువైన ప్రాణాలు కాపాడడంలో వీరి పాత్ర ఎంతగానో ఉందని%ట% అలాగే మీరు చేస్తున్న సేవలను గుర్తింపు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అధికారి రవికుమార్ మరియు నారాయణపేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర నారాయణపేట జిల్లా కేంద్రంలో నేషనల్ ఇ ఏం టీ డే ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**కోస్గి మేజర్ న్యూస్:** భగవాన్ సత్యసాయిబాబా సేవ సమితి ఆధ్వర్యంలో కోస్గి బస్ స్టాండ్ లో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించారు.బుధవారం స్థానిక బస్టాండ్ లో కోస్గి సత్యసాయిబాబా సేవా సమితి సభ్యులు కెణం శివరాజ,బీచ నాగేశ్వర్ రావు,అంజిలయ్య, విష్ణు,వెన్న శేఖర్, శ్రీనాథ్ తదితరులు చాలివేంద్రము ప్రారంభించారు.వేసవిలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చల్లని నీటిని అందిస్తూ సత్యసాయి భక్తి మార్గాన్ని అనుసరిస్తున్నామని సత్యసాయి సేవ సమితి సభ్యుడు విష్ణు తెలిపారు.ప్రతి సంవత్సరం వేసవి కాలం ఆరంభంలో స్థానిక బస్టాండ్ లో ప్రయాణికులకు అందుబాటులో మంచి నీళ్ళు అందిస్తున్నామని అన్నారు.ఈసందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఇంచార్జ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ

**- త్వరలోనే అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల పంపిణీ**

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తోందని, ప్రజలు అమ్ముకోకుండా తమ వినియోగానికి మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాలో 335 రేషన్ షాపుల ద్వారా 1.62 లక్షల రేషన్ కార్డుదారులకు,5.5 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు నెలకు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మార్కెట్‌లో 40 రూపాయల విలువైన బియ్యాన్ని ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందించడం పేదల సంక్షేమానికి గొప్ప సూచిక అని పేర్కొన్నారు. రైతులు పండించిన సన్న వడ్లకు ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ. 500 బోనస్ అందించడం జరుగుతుందని, వడ్లను ప్రాసెస్ చేసిన అనంతరం అట్టి సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రక కార్యక్రమం అని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని గత ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ, పేదవారికి కూడా సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నమూనా గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అనంతరం కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాల నిర్మాణపు పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనుల కోసం ఉపయోగిస్తున్న సామగ్రి పనుల నాణ్యత, నిర్మాణ విధానాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నందున, ఈ నమూనా గృహాన్ని ప్రజలు ప్రత్యక్షంగా పరిశీలించి, తక్కువ ఖర్చుతో సొంత ఇళ్లు నిర్మించేందుకు ప్రేరణ పొందేలా చేయాలని పేర్కొన్నారు. ఈ మోడల్ గృహం ద్వారా ప్రజలకు నిర్మాణ విధానం స్పష్టంగా అర్థమవుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 5 లక్షల లోపు వ్యయంతో ఇళ్లను నిర్మించేందుకు వారు సులభంగా ప్రణాళిక రూపొందించుకోగలరని తెలిపారు. అందువల్ల పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,డి.ఆర్. విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, డివై రామన్న,అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి, డిసిఎస్ఓ స్వామి కుమార్, ఎంపీడీఓ సుజాత, రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణ బిజెపి అధ్యక్షురాలు రజాకా జయశ్రీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రేషన్ దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం అంటూ ఉదరగొడుతూ వాస్తవాలను దాచిపెట్టడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కె చెల్లింది. రేషన్ దూకాణాలు అంటేనే జాతీయ ఆహార పంపిణి కేంద్రం,అలాంటిది మేమే ఇస్తున్నాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గులేని తనానికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ 90% నిధులతో ఈ రేషన్ షాప్ లు నడుపుతూ బిపిఎల్ కార్డ్(తెల్ల రేషన్ కార్డ్) ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున లబ్ధిదారులకు బియ్యాన్ని ఇస్తున్న కూడా రేషన్ దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో పెట్టక పోవడం దారుణం. 2020 లో కరోన మొదలయినప్పటి నుంచి ఈ రోజు వరకు ఒక్క రూపాయి కూడా లేకుండా ఫ్రీ గా ఇస్తున్న మళ్ళీ 2024 నుంచి 2029 వరకు ఫ్రీ గా ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి ఆ మాటకు కట్టుబడి వుంటూ 90%వాటాను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కూడా రాష్ట్రం ప్రధాని పై వివక్ష చూపుతూ రేషన్ దుకాణాల్లో మోడీ ఫోటో పెట్టకపోవడం చూస్తుంటే బీజేపీ ని చూసి కాంగ్రెస్ పార్టీ భయపడుతున్నట్టు కనిపిస్తుంది. ఏదిఏమైన కూడా రాష్ట్రంలో ప్రతి రేషన్ షాప్ లలో మోడీ ఫోటో ను ఉంచాలని విన్నవిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,పార్లమెంట్ కో కన్వీనర్ శ్యామ్ రావ్,బిజెపి సీనియర్ నాయకులు మధు గౌడ్, మోహన్, నరసింహ శెట్టి, వాసు,నరసింహ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీలకు ఎంపికైన గిరిజన విద్యార్థిని ఇస్లావత్ అనూష

**- క్రీడాకారిని ని అభినందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం అనకాయపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన కబడి క్రీడాకారిణి ఇస్లావత్ అనూష ఇటీవల బీహార్ లో జరిగిన జాతీయస్థాయి కబ్బడి క్రీడ పోటీలకు ఎంపికైంది. బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి క్రీడాకారిణి అనుషను శాలువాలతో,పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందించారు మారుమూల ప్రాంతం పిల్లిగుండ్ల తండకు చెందిన రెడ్యా నాయక్ జ్యోతిల కూతురు అనూష క్రీడల పై ఉన్న మక్కువతో కఠోర సాధన చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారిస్తే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ భారతి ఆంజనేయులు నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం. ఆర్థిక అభివృద్దె కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి వారికి ఆర్థికంగా చేయూత నివ్వడంతో పాటు మెరుగైన పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు బుధవారం వనపర్తి నియోజకవర్గంలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, వనపర్తి, మండల కేంద్రాలలోని రేషన్ దుకాణాలలో ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు ధరలకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని, అక్రమ రవాణా జరిగేదని నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జిల్లా ఆదనపు కలెక్టర్ ఆర్డిఓ ఆయా మండలాల తాసిల్దార్ లు రేషన్ డీలర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి లు వెంకటస్వామి రమేష్ గౌడ్ మాజీ సర్పంచులు వెంకటస్వామి ఆర్ శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ నాయకులు రామచంద్రయ్య గౌడ్ సుదర్శన్ రెడ్డి చిన్న మందడి శ్రీనివాస్ యాదవ్ సుర ప్రభాకర్ సాగర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి టైలర్ రవి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ముందు ఆయన విగ్రహాన్ని పెట్టి ముసుగు తొలగించకుండా ఉండటాన్ని నిరసిస్తూ, అక్కడే ఆయన వర్ధంతిని నిర్వహించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో మహనీయుల విగ్రహాలపై అగ్రకులాల నాయకులచే రాజకీయ గ్రహణం ఏర్పడిందని, అందుకే బీసీ మహనీయుల విగ్రహాల దగ్గర రాజకీయం చేయకుండా త్వరగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రారంభం చేయాలని కోరుతూ, గౌడ అన్నలపై గౌరవంతో వారి సూచనలతో అందరూ కలిసి విగ్రహ ప్రారంభ చేసే విధంగా పదిహేను రోజుల్లో ఏదైనా తేదీ ప్రకటించాలని కోరుతూ ఒక విన్నపం చేస్తున్నాము. లేనియెడల మేమే ముందుకు వస్తామని 15 రోజుల్లో కార్యాచరణ చేస్తామని. ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ మార్నింగ్ మానిటరింగ్ మెంబర్ గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, భాస్కర్, సత్యం సాగర్, శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**గద్వాల మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారిని సరోజ, వివిధ శాఖల అధికారులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాజస్థాపకుడు సర్దార్ పాపన్న ఆశయ సాధనాలను కొనసాగిద్దామని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పిలుపు నిచ్చారు. దళిత బహుజన ఆరాధ్య దైవం సర్దార్ పాపన్న అని ఆయన కొనియాడారు ఇలాంటి మహా వీరుడిని ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామంలో 315 వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని గౌడ కులస్తులు పూలమాల అలంకరించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య గౌడ్ మాట్లాడుతూ మొగలు చక్రవర్తుల నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి పోరాడిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్ కడుకుంట్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మన్యం గౌడ్ మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం భవనం ముందు ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాం స్య విగ్రహానికి ఆయన వర్ధంతి పురస్కరించుకొని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడారు. ఈసందర్భంగా ఐఎన్టీయూసీ తెలుగు రాష్ట్రాల కార్యదర్శి బంగారి పర్వతాలు జన్మదినం కావడంతో కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు అంతటి వేణుగోపాల్ గౌడ్, సంఘం జిల్లా కార్యదర్శి చెక్కల రమణ గౌడ్, రాజేందర్ గౌడ్, భగవంత్ గౌడ్, రమేష్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, అనిల్ గౌడ్, శివ గౌడ్, నరేందర్ గౌడ్, శంకర్ గౌడ్, చంద్రగౌడ్, వెంకటేష్ గౌడ్, అల్లోజీ, వెంకటస్వామి, రఘుబాబు, వాల్యానాయక్, పరుశరాములు, సత్యశీల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఏప్రిల్ 5న నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమావేశమై చర్చించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మరింత ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఆయా సంఘాల నాయకులు, ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సమావేశానికి హాజరైన పలువురు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణతోపాటు, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ ఇతర సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్ కళాభవన్ లో సమావేశం ఏర్పాటు చేసి భోజనాలు ఏర్పాటు చేయాలని, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మెట్లను ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ రాజారాం

### - ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి మార్చ్31న పదవీ విరమణ పొందిన డిసిఆర్బి హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్ ని బుధవారం ఉదయం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని,పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబ సభ్యులతో గడుపుతూ సమాజ సేవ చేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా చూడాలని తెలిపారు. పోలీస్ శాఖ మీకు ఎల్లవేళలా అండగా ఉంటదని ఎస్పీ గారు హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చూసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్సూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ త్వరగా వచ్చేలా చూడాలని వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఎస్ ఐ లు సునీత, రమేష్, నరేష్, ఆర్ ఎస్ ఐ లు శివ శంకర్, మద్దయ్య, పదవి విరమణ పొందిన రాజా రామ్ భార్య లక్ష్మీ, పిల్లలు పవన్ కుమార్, వెంకటేష్, పోలీస్ సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూముల వేలం పాటను ఆపాలి : సిపిఎం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులపై,సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్ డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని ,జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ,ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నూతన భవనాలు ,వసతి గృహాలు ,కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల,ప్రజల న్యాయమైన డిమాండ్ ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అణిచివేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీకి సంబంధించిన భూముల పై ప్రభుత్వం అడుగుపెట్టే అర్హత లేదని అన్నారు. భవిష్యత్తు లో విశ్వవిద్యాలయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేయడం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటి అని ప్రశ్నించారు .ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమిని హెచ్ సి యు కు అప్పగించాలని ,రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, జోషి, అరుణ్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యూ పై ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సిపిఎం డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు . రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నారాయణపేట కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లె కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు .విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవిద్యాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు తమ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థుల పట్ల పోలీసులు కర్కషంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు అండగా హెచ్ సి యూ ని ముట్టడించిన సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శించారు. విద్యార్థులు నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వవిద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్ ,బలరాం అంజిలయ్య గౌడ్, జోషి,అరుణ్ కుమార్, బొమ్మనపాడు బాల్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి శ్రీ చైతన్య విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు



కోస్గి మేజర్ న్యూస్: కోస్గి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల జాతీయస్థాయి ఐఎన్ టిఎస్ ఓ పరీక్షలను నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు వారి ప్రతిభను కనబర్చారు విద్యార్థుల యొక్క ప్రతిభకు అద్దం పట్టేలా యస్ టీ ఎస్ ఓ లో జాతీయ స్థాయి మొదటి బహుమతి 4వ తరగతికి చెందిన అద్విక్ కు, జాతీయ స్థాయి రెండవ బహుమతి 8వ తరగతికి చెందిన అక్షయ చంద్ర,జాతీయస్థాయి మూడవ బహుమతి 6వ తరగతి కి చెందిన ఆదిత్య నందన్, జాతీయస్థాయి నాలుగో బహుమతి 5వ తరగతి కి చెందిన శ్రీనిధి, జాతీయస్థాయి నాలుగవ బహుమతి అజయ్ చంద్ర 9 వ తరగతి, జాతీయ స్థాయి ఐదవ బహుమతి జాహ్నవి మూడవ తరగతి,భానుప్రియ ఏడవ తరగతి, మొత్తం 103 మంది విద్యార్థులు వారి ఘనతను సాధించినందుకు విద్యార్థిని విద్యార్థులకు పథకాలు అందించారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పోటీ పరీక్షలు నిర్వహించడంలో ముందుంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జి ఎం భాస్కర్ రెడ్డి,కోఆర్డినేటర్ రఘుబాబు, అకాడమిక్ డీన్ వినయ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో డిటి హరిచందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అత్యాచార ఘటన సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత హేయమైన చర్య అని అన్నారు, గుడిలో పనిచేసే వ్యక్తి ఇలాంటి ఘటనలకు పాల్పడితే వచ్చే భక్తులు భయ భ్రాంతులకు గురవుతారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, బాధితురాలికి ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం తో పాటు ముగ్గురు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు, వినతి ఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పులిజాల పరుశురాములు, చిలుక బాల్ రెడ్డి, కిషోర్, (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా నాయకుడు చంద్రయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రాము, పరుశురాములు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన పానుగంటి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం కింద 2000 రూపాయలను అందజేశారు పరామర్శించిన వారిలో పానుగంటి కుర్మయ్య ఎండి గౌస్ పెద్ద వెంకటేష్ పానుగంటి రాజు మాసయ్య మన్యం రాములు ఉన్నారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని ధమాగాన్ పూర్ గ్రామానికి చెందిన మానస్(4 సం,,లు) సుమారుగా 11:30 గంటల సమయంలో తమ ఇంటి ముందు ఉన్న నీటి సంపులో పడడం జరిగిందని, బాలుని హుటాహుటిన మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా మరణించినట్టు డాక్టర్లు చెప్పడం జరిగిందని బాలుడు తండ్రి తెలిపారు. తండ్రి మైపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## మహిళపై అత్యచారానికి పాల్పడిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### పాలమూరు అధ్యాయన వేదిక జిల్లా కన్వినర్ గుండె వెంకట్ గౌడ్

**చారకొండ: మేజర్ న్యూస్ :** ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయ దర్శనానికి వచ్చిన మహిళపై సాముహిక అత్యచారానికి పాల్పడిన దుండగులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పాలమూరు అధ్యాయన వేదిక జిల్లా కన్వినర్ అడ్వకేట్ గుండె వెంకట్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈప టనపై ప్యాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి అత్యచారానికి పాల్పడిన దుండగులకు కఠిన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే భాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## పుట్టేడు దుఃఖాన్ని దిగమింగి. ధైర్యంతో పరీక్షకు హాజరైన విద్యార్థిని భాగ్యలక్ష్మి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కన్నతల్లి మరణించిన దుఃఖాన్ని దిగమింగుకొని పరీక్షకు హాజరైన సంఘటన చోటు చేసుకుంది.మండలంలోని లాల్ కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పల్లమర్రి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి అనే విద్యార్థిని పది పరీక్షలు వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో రాస్తున్నారు.భాగ్యలక్ష్మి తల్లి వెంకటమ్మ వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు.ఈ మరణాన్ని తట్టుకోలేక విద్యార్థిని చివరి సాంఘిక శాస్త్రం పరీక్షకు రాలేనని విద్యార్థిని చెప్పడంతో బుధవారం మండల విద్యాధికారి మురలీకృష్ణ, సీఆర్పీ విజయసింహ లు విద్యార్థిని గ్రామానికి వెళ్లి మరణించిన తల్లిని పరామర్శించి చివరి పరీక్ష రాయాలని భాగ్యలక్ష్మి కి ధైర్యం చెప్పి వడ్డేమాన్ పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చి పరీక్ష వ్రాయించారు.ఒకపక్క తల్లి మరణంతో ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకొని పరీక్ష రాసిన భాగ్యలక్ష్మిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ శంషోద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంషోద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో మండంలో వివిధ గ్రామాలకు చెందిన వారికి అవగాహన కల్పించాలరు. ఈసందర్భంగాగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఆపరచిత వ్యక్తులు ఎవరైన సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వ్యక్తిగత, బ్యాంకు, ఆధార్కార్డు, ఓటీపీ తదితర వివరాలను అడిగితే చెపొద్దని అన్నారు. బహుమతులు గెలుచుకొన్నారని, ఈమెయిల్, మెసేజ్లకు స్పందించవద్దన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఏలాంటి రుణాలు తీసుకోవద్దని ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడితే మోసపోతారని అన్నారు. వేసవిలో దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్ధాలకు బానిసలైతే వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ నాగయ్య, పోలీసా కానిస్టేబుళ్లు శేఖర్, జంగయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు అరెస్ట్ : ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు సరిరామ్ నాయక్



**చారకొండ: మేజర్ న్యూస్ :** లంబాడా జాతికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్తున్న మండల ఎల్ హెచ్ పిఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అప్రజాస్వామికమని ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షుడు సరిరాంనాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడా జాతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారంగా మంత్రిపదవి ఇవ్వకపోవడం హేయమైన చర్య అని అన్నారు. మంత్రి పదవులు సీఎం రేవంత్రెడ్డి వద్ద పెట్టుకోవడం తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పదించి లంబాడా జాతికి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఎల్ హెచ్ పిఎస్ నాయక లు రాజేష్ నాయక్, మల్లేష్ నాయక్, శ్రీరాంనాయక్, బలరాంనాయక్, గణేష్ నాయక్ తదితరులున్నారు.

## యువత క్రమశిక్షణతో మెలగాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** యువత చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లాలని ఎస్సై నరేష్ కుమార్ సూచించారు బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర అగ్నిపత్ కి ఎంపికైన యువకులను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో మెలగాలని కన్న తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఆదర్శంగా నిలవాలని కోరారు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎంపికైన యువకులకు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దామోదర్ రెడ్డి సిబ్బంది తదితరులున్నారు.

### పలు వివాహా వేడుకలకు మరియు నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహా వేడుకలకు మరియు నూతన గృహప్రవేశానికి మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం,గట్టు మండలం చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామంలో జరిగిన నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**మల్దకల్ మెజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైమర్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు మల్దకల్ ఎంఈఓ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ మార్చి 21న 10వ తరగతి పరీక్షలు మొదలై, ఏప్రిల్ 2న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 180 మంది విద్యార్థులు, ప్రైమర్ స్కూల్ 130 మంది విద్యార్థులు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో 169 విద్యార్థులు హాజరైతే అందులో ఒక్కరు పరీక్ష కేంద్రానికి రాలేదని అన్నారు. బుధవారం సోషల్ సబ్జెక్టు జరిగిందని అందులో భాగంగా మూడు పరీక్ష కేంద్రాలలో కలిపి 479 విద్యార్థులను కేటాయించగా 478 మంది హాజరైనట్లు ఎంఈఓ సురేష్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు ఎంఈఓ ఝాన్సీ రాణి

**చారకొండ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఈనెల 21న ప్రారంభమైన పది పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయని ఎంఈవో ఝాన్సీరాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 177 మంది విద్యార్థులు అన్ని పరీక్షలకు హజరయ్యారని తెలిపారు. పరీక్షలు విజయవంతంగా ముగియడంతో విద్యార్థులు ఆనందోత్సవాలతో పరీక్ష కేంద్రం నుండి కేరింతలు కొట్టుకుంటు వెళ్లిపోయారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**లింగాల,మేజర్ న్యూస్:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది,జీవిత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు దోహదపడే పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రమైన లింగాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదేవిధంగా సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. పదవ తరగతి పరీక్షల తుది ఫలితాల ఆధారంగా తమకిష్టమైన రంగాన్ని ఎంచుకొని కాలేజీ చదువులు కొనసాగించి అందులో రాణిస్తామని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని రెండు సెంటర్లు జడ్పీహెచ్ఎస్ పెద్దమందడి మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, పెద్దమందడి నందు 364 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో కేటాయించబడి 363 మంది విద్యార్థులు రోజు హాజరై ఏడు రోజులపాటు అన్ని పరీక్షలను చాలా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పూర్తి చేయడం జరిగింది ఇట్టి పరీక్షలనిర్వహణలో సహకరించినటువంటి విద్యాశాఖ సిబ్బంది మరియు పాత్రికేయ మిత్రులు మరియు మా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, విద్యాభిమానులు, పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు, మండల, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులకు వారి సిబ్బందికి అందరికీ ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేసుకుంటున్నాం.. విద్యార్థులు భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగంలో అడ్మిషన్లు పొంది ఉన్నత స్థాయిలో ఎదగాలని విద్యార్థులకు సూచించడం అయినది.. బాణం విష్ణు మండల విద్యాధికారి ,పెద్దమందడి

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గత నెల మార్చ్ 21న ప్రారంభమైన పదవ తరగతి 2024- 25 పబ్లిక్ రెగ్యులర్ పరీక్షలు నిన్నటితో ముగిశాయి.బుధవారం డి ఈ ఓ ప్రవీణ్ కుమార్ వివరాలు తెలియజేస్తూ, అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. నిన్న నిర్వహించిన సాంఘిక శాస్త్ర పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 12,769 విద్యార్థులకు గాను 12,736 మంది విద్యార్థులు హాజరుకాగా, 33 మంది విద్యార్థులు పరీక్షకు గైర్ హాజరయ్యారు. ప్రైవేటు విభాగంలో ఏడు మంది విద్యార్థులకు గాను ముగ్గురు పరీక్షకు హాజరుకాగా నలుగురు విద్యార్థులు పరీక్షకు గైర్ హాజరయ్యారని తెలిపారు. పరీక్షలను అడిషనల్ కలెక్టర్ 1, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ 1, అడిషనల్ ఎస్పీ 1, డిస్టిక్ లెవెల్ అబ్జర్వర్ 1, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ 11, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ ఎగ్జామ్స్ 3, ఫ్లయింగ్ స్కాట్స్ 22 పరీక్షలను సజావుగా నిర్వహించడంలో తమ పాత్ర పోషించారని కృతజ్ఞతలు తెలియజేశారు. నేటితో ఒకేషనల్ పరీక్షలు కూడా పూర్తవుతాయని తెలిపారు.

## బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శివ నాయక్ ముందస్తు అరెస్ట్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** లంబాడాలను మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ పై ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ ను ముందస్తు అరెస్టు చేసిన వనపర్తి రూలర్ పోలీసులు ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అన్యాయం చేయకండి అని అన్నారు. గిరిజనులు నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ స్వర్గీయ ఇందిరాగాంధీ గారు ఉన్నప్పుడే గిరిజన బిడ్డలను గుర్తించి రిజర్వేషన్ ప్రకటన చేశారు అలాంటి తరుణంలో రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత గిరిజనులకు ఓట్ల కే పరిమితం అవుతున్నారు కనీసం గిరిజన బిడ్డలకు మంత్రి పదవి ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 45 లక్షల మంది గిరిజన బిడ్డలకు అన్యాయం జరుగుతుంది అని వారు మండిపోయారు కాంగ్రెస్ పార్టీ కి గిరిజన బిడ్డలు ఏకతాటిగా ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా కాంగ్రెస్ పార్టీని గెలిపించింది కూడా లంబాడ సామాజిక వర్గమే అలాంటి లంబాడ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వకుండా మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ వెంటనే గిరిజన బిడ్డలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉగాది పండుగ కానుకగా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత**

**మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్**



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ కానుకగా నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రవేశపెట్టిన ఉచితంగా పంపిణీ చేసే ప్రతిష్టాత్మక పథకాన్ని గద్వాల పట్టణంలోని 22 వార్డ్ లో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, నాగరాజు, ఎల్లప్ప,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,శెట్టి ఆత్మకూరు లక్షణ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి,టిఎన్ఆర్ జగదీష్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, సమివుల్లా,పాతపాలెం ఆనంద్ గౌడ్,సద్దనోముపల్లి గోపాల్, పెదొడ్డి రామకృష్ణ,వెంకటస్వామి గౌడ్,శెట్టి ఆత్మకూరు కృష్ణయ్య గౌడ్, దడవాయి నర్సింహులు,తుంకుంట కృష్ణయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుప్లా దశరథ్ నాయక్ చింతకుంట తండాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**బాలానగర్ మేజర్ న్యూస్ :** పేద ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమమని, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుప్లా దశరత్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సన్నబియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాములో భాగంగా మంగళవారం దశరథ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చింతకుంట తండాలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, రామచంద్రనాయక్, హేమ్లా నాయక్, సూర్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని బుధవారం అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ రవికుమార్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం గా మండలంలోని అన్ని గ్రామంలో రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణి ప్రారంభమైందని రవికుమార్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసి మహంకాల విష్ణు, మాజీ కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, నాయకులు తౌఫిక్, హరీష్ నాయక్, రాకేష్ గౌడ్, దేవరాజ్, రవి నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ముడుమాల్ లో మండల నాయకుల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాని ప్రారంభించారు. ఆనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ భారతి, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, పంచాయతీ కార్యదర్శి రాజు,సీనియర్ నాయకులు పల్లె సురేష్, తిరుమల్ రెడ్డి,తమ్మప్ప,గడుగు వెంకటేష్, రాఘవేంద్ర,బాల్ రాజ్, బస్వరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట : జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్,మాజీ వార్డు,బాలమైసయ్య, కూన జయమ్మ, సాయమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, డీలర్ రాములు, ఎముక రాము, తదితరులు ఉన్నారు.

## పల్లెలో సన్న బియ్యం సంబరాలు



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణి చేయాలన్న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద కుటుంబానికి సన్నబియం ఇవ్వాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆశయాన్ని గుంగుమల్ మండల కేంద్రంలో ని గొల్ల బాలరాజు రేషన్ షాపులో మండల రెవెన్యూ అధికారి భాస్కర్ స్వామి మరియు మండల కాంగ్రెస్ నాయకులు సుంకుం రెడ్డి విక్రమ్ రెడ్డి మధుకర్ రావ్ లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## పంజుగులలో సన్న బియ్యం పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అదేశాల మేరకు పంజుగుల గ్రామం లో రేషన్ షాపులలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ వాడలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మాజీ జడ్పిటిసి అశోక్ రెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు కొత్త చెంద్ర రెడ్డి, కౌకుంట్ల శ్రీను, ఈశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండల్ పాలెపు, కాంగ్రెస్ నాయకులు ఇప్ప పర్వతలు,లక్ష్మయ్య, గోపాల్, బాలస్వామి, మాజీ సర్పంచ్ సింగోటం, పరుశరాములు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ సన్నబియ్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని చౌక ధర దుకాణంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ ప్రారంభించి పేదలకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేష్, ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, రేషన్ డీలర్ శ్రీనివాస్,మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్, మహదేవ్,నాగేష్, మహేష్, అనిల్ కుమార్, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చేరి అప్పారెడ్డిపల్లి లో సన్న బియ్యం పంపిణీ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని శేరి అప్పారెడ్డి పల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా రాంరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పేదలందరికి సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టడం హర్షదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ నరేందర్రెడ్డి, గ్రామ కార్యదర్శి ఎస్కే. ఖదీర్, మాజీ ఉపసర్పంచ్ భగవాన్, జంగారెడ్డి, సుధాకర్రెడ్డి, ఈదమయ్య, అలివేలు, తిరుపతయ్య, రాములు, లింగాచారి, లక్ష్మయ్య, సురేష్ మణిపాల్, కూమార్సింగ్, బీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సన్న బియ్యం..



**కోస్గి మేజర్ న్యూస్:** నిరుపేదలకు సన్న బియ్యం వరం లాంటిందని నారాయణపేట ఆర్డీఓ రామచందర్ నాయక్ అన్నారు.బుధవారం కోస్గి పట్టణంలోని 7వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ దుకాణంలో సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బక్క శ్రీనివాసులు,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్షన్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు,పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాసులు, సింగల్ విండో చైర్మన్ భీమ్ రెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్,ఇద్రిస్,సోమశేఖర్,గండిట్ సురేష్,డీలర్లు చికినే అంజయ్య,మాసుల కృష్ణ,నరేష్,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికి సన్న బియ్యం బువ్వ

**- యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్**





**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం పేద ప్రజల కంచంలో సన్న బియ్యం బువ్వ ఓ వరం లాంటిదని మండల యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్ అన్నారు. బుధవారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాం సరఫరా రేవంత్ రెడ్డి ఘనత అన్నారు. కావున సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ%శీ% జి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే ఆదేశానుసారంగా దేవరకద్ర నియోజకవర్గం లోని చిన్న చింతకుంట మండలం చిన్న వడ్డేమాన్ గ్రామంలో బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమరేష్ మాజీ ఎంపిటిసి స్వప్న శివకుమార్ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం డైరెక్టర్ పి. నాగరాజు ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎల్. రవీందర్ అర్జున్,ప్రిన్స్, దయానంద్, ఏ. శేఖర్, శెంకర్,కథలప్ప,రామచంద్రి, శ్రీనివాసులు. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి**




**ఊర్కొండపేట:** ఆలయం వద్ద మహిళపై అత్యంత పశవికంగా అత్యాచారానికి పాల్పడిన నిందితులని కఠినంగా శిక్షించాలని భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కే పద్మావతి డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ పేట పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఓ మహిళపై అత్యంత కిరాతకంగా ,రాక్షసంగా అత్యాచారానికి పాల్పడిన తొమ్మిది మంది నిందితుల్ని వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్ష అమలు చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. మద్యం మత్తులో ఉన్న ఆలయ ఉద్యోగి అత్యంత కిరాతకానికి పాల్పడి మిగతా 9 మందికి ఫోన్ చేయడం ద్వారా అందరూ కలిసి మహిళ పట్ల ఇంత అమానవీయంగా దారుణానికి వొడిగట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనలో సంబంధం ఉన్న వారఅందరిని అరెస్టు చేసి మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాధవి,సత్యమ్మ, మరియు సింధు, లక్ష్మీ కళ, వరలక్ష్మీ,పద్మ, జ్యోతి, మణెమ్మ,అనన్య పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూముల అమ్మకాన్ని నిరసిస్తూ సిపిఐఎం ధర్నా



**పాలమూరు మేజర్ న్యూస్ :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు ) లో ఉన్న భూములను కార్పొరేటు శక్తులకు అమ్మడాన్ని నిరసిస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో బుధవారం మల్లికార్జున ఎంటర్ప్రైజెస్ ముందు చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాము మాట్లాడుతూ హెచ్ సి యు కు సంబంధించిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ శక్తులకు అమ్మడాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, సిపిఎం టౌన్ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్,నాయకులు రాజ్ కుమార్, గోనెల నాగరాజు నరేష్, గోవర్ధన్, బుచ్చన్న మహిళలు పాల్గొన్నారు.

### నూతన పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణాలకు ఎంపిక చేసిన స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**ధరూర్ మేజర్ న్యూస్:** ధరూర్, కేటీ దొడ్డి మండల కేంద్రాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణాలకు ఎంపిక చేసిన స్థలాలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ డి.ఎస్పి వై. మోగిలయ్య , గద్వాల సిఐ టి శ్రీను తో కలిసి సందర్శించి పరిశీలించారు. ధరూర్ మండల ప్రజల సౌకర్యార్థం , మండల ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా ధరూర్ మండల కేంద్రంలో ఎం ఆర్ వో కార్యాలయం దగ్గర ఉన్న స్థలాన్ని, పారుచర్ల స్టేజీ దగ్గర, జాంపల్లి గ్రామం దగ్గర ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలాల్లో ప్రజలకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసి త్వరలో నుతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే కేటీ దొడ్డి మండల కేంద్రము లో ఇప్పటికే ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ స్థలాన్ని కూడా జిల్లా ఎస్పీ సందర్శించి భూమికి సంబంధించిన వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ ఏ. ఈ అనీల్ శాస్త్రి, ధరూర్,కేటీ దొడ్డి ఎస్సై లు శ్రీ హరి, శ్రీనివాస్ లు, ధరూర్ పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## బి జిల్లా సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి గిరి కుమార్ కల్కోట..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** నేటి యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి గిరి కుమార్ కల్కోట అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ జాగ్రూక్త దివాస్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా డీఎస్పీ గిరికుమార్ మాట్లాడుతూ. ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగ్రూక్త దివస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బెట్టింగ్ అప్స్ ఫ్రాడ్, ఐపీల్ టికెట్స్ ఫ్రాడ్, ఇంపెర్సొనేషన్ ఫ్రాడ్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ఈమధ్య జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ ల బెట్టింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ ఎస్ఐ కురుమూర్తి, సి.ఐ విష్ణు వర్ధన్ రెడ్డి మండల నాయకులు నాయకులు సంజీవ్ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్ మరియ ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన.

**- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత.**

**- మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.**



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గద్వాల గౌడ కులస్తుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరిత మాట్లాడుతూ మత దుర్హంకారులైన కుతుబ్ షాహి లను, మొగల్ చక్రవర్తులను ఎదిరించిన తొలి తెలుగు జాతీయ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. 17వ శతాబ్దంలోనే అగ్రకుల, అగ్రవర్ణాల మతోన్మాదుల ఆధిపత్య దోపిడీ పీడనలను బహుజనులను కలుపుకొని ఎదిరించిన శూరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాజులకు, చక్రవర్తులకు దీటుగా సామాన్యుడు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టగలడనే విశ్వాసాన్ని మూడున్నరశతాబ్దాల పూర్వమే నిరూపించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తుచేసారు. ప్రస్తుతం దేశంలో ఏలుబడిలో ఉన్న మతోన్మాద ప్యాసిస్టులను వ్యతిరేకించకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకని సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ఆయన ఆశయాలను తీసుకొని, బహుజనులందరినీ ఐక్యం చేశారని సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మధుసూదన్ బాబు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, శెట్టి ఆత్మకూరు కృష్ణయ్య గౌడ్,తాటికుంట జనార్ధన్ గౌడ్, తుంకుంట కృష్ణయ్య గౌడ్, రామన్ గౌడ్, శ్రీధర్ గౌడ్,, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, నాగరాజు, ఎల్లప్ప,యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,డి.ఆర్.శ్రీధర్.,శెట్టి ఆత్మకూరు లక్షణ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి,టిఎన్ఆర్ జగదీష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, వెంకట్రాములు గౌడు,పటేల్ శ్రీనివాసులు,సద్దనోముపల్లి గోపాల్, పెదొడ్డి రామకృష్ణ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులు,చింతరేవుల కృష్ణ గౌడ్ మల్లికార్జున గౌడ్, తప్పెట్లమోర్స్ రంగస్వామి గౌడ్, దడవాయి నర్సింహులు,అమరవాయి రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సన్నరకం బియ్యాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**







**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల కేంద్రంలోని 35వ,26వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించి, లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు, ఉగాది పండుగ కానుకగా నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజలు దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, నాణ్యమైన సన్న బియ్యాన్ని జిల్లాలోని అర్హులైన కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందిస్తోందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 335 రేషన్ షాపుల ద్వారా 1,62,000కి పైగా రేషన్ కార్డుదారులకు,మొత్తం 5,50,000 మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం అందజేయబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారికి నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఈ సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్లో కిలోకు ?40 విలువైన అధిక నాణ్యత గల సన్న బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ బియ్యాన్ని కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని,బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేయరాదని తెలిపారు. రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ,ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యానికి మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాల్కు రూ. 500 బోనస్ అందిస్తోందని తెలిపారు. ఈ విధంగా,రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని,ఎంతటి కష్టమైనా వారి ఆకలి తీర్చాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల ఆకలిని తీర్చాలని సంకల్పించి రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని,అప్పటి నుంచి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు బియ్యం పంపిణీ కొనసాగిస్తూ వచ్చిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా,రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి,బియ్యంగా మార్పిడి చేసి,రేషన్ షాపుల ద్వారా పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. మార్కెట్లో కిలో రూ.40 విలువైన సన్న బియ్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం ప్రభుత్వ సంకల్ప బలానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు అమ్మకుండా,కేవలం తమ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలోనే ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, డిసిఎస్ఓ స్వామి కుమార్, రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించాలని పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.జి.ఎన్.శ్రీనివాస్ ను జిల్లా బి.సి.సమాజ్ నాయకులు కోరారు. బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉపకులపతిని కలిసిన బి.సి.సమాజ్ జిల్లా నాయకులు బడుగు వర్గాలకు అక్షరజ్యోతిని ప్రసాదించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. అలాగే విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కేంద్రం ద్వారా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడానికి వీలవుతుందన్నారు. పూలే భారత సమాజానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బి.సి.సమాజ్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ సాగర్, జిల్లా మాజీ విద్యాశాఖాధికారి డా. ఎస్. విజయ్ కుమార్, ఉమ్మడి జిల్లా బి.సి.ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా.భీంపల్లి శ్రీకాంత్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు బుగ్గన్న, పాలమూరు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వి.భూమన్న, పాలమూరు విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్ జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి సిపిఎం డిమాండ్



**దరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ధరూర్ మండల సిపిఎం నాయకులు దేవదాసు డిమాండ్ చేశారు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ధరూర్ మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తా ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవిద్యాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు తమ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న హెచ్సియు విద్యార్థుల పట్ల పోలీసులు కర్కషంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు అండగా హెచ్సియుని ముట్టడించిన సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శించారు విద్యార్థులు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వవిద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేకల నరసింహులు ప్రవీణ్ మోష గోవిందు వినయ్ ఆంజనేయులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కృష్ణ మేజర్‌న్యూస్ :** మండలంలోని హిందూ పూర్ లో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఈ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే ప్రభుత్వం ద్వారా మద్దతు ధర లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య,ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, ఏపిఎం బస్వరాజు, పంచాయతీ కార్యదర్శి మహేష్,మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ గౌడ్, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం పై విద్యార్థులకు అవగాహన



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో తాడూరు మండలం లోని ఇంద్రకల్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వివరిస్తూ 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లి చదువుకోవాలి అన్నారు అమ్మాయిలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలి అన్నారు బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి చెప్పాలి అన్నారు తద్వారా బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవచ్చు అన్నారు తద్వారా బాలికలకు రక్షణ లభిస్తుంది అన్నారు ఫోక్సో చట్టం అమ్మాయిలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది అన్నారు విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలి అన్నారు విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలి అన్నారు విద్యార్థులందరూ వారికి ఇష్టమైన రంగంలో ఎదిగి జీవితంలో ఉన్నతంగా జీవించాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ లు బాలస్వామి , శ్యాంసుందర్, మల్లేష్,ప్రధాన ఉపాధ్యాయుడు మరియు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి మేలు : ఎమ్మెల్యే మేఘారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ రాజ్యంలో సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిం దని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని 22వ రేషన్ షాపులో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సమాన భోజనం అందించాలన్న ఉద్దేశమే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి తాసిల్దార్ తిలక్ రెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ ఆర్ ఐ యాదయ్య టౌన్ అధ్యక్షులు శివన్న శేఖర్ నాదేష్ యాదవ్ వెంకటయ్య రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు తదితరులున్నారు.

# అత్యాచార కేసులో నిందితుల రిమాండ్

### - బాధితురాలికి అండగా ఉంటాం - నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేటలో వివాహిత (30) పై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఏడుగురు నిందితులు మహేష్ గౌడు, సాదిక్ బాబా, మార్పాకుల అంజి గౌడ్, కార్తీక్ గౌడ్, వాగుల్దాస్ మణికంఠ గౌడ్, హరీష్ గౌడ్, మట్ట అంజి గౌడ్ లను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ వెల్లడించారు. బుధవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గత నెల 29న ఓ వివాహిత మహిళ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ దర్శనానికి వచ్చిందని పేర్కొన్నారు. సదరు మహిళ తన బంధువుతో కలిసి రాత్రి 10 గంటల 30 నిమిషాల ప్రాంతంలో ఆలయానికి కొద్ది దూరంలో మాట్లాడుతుండగా దీనిని గమనించిన నలుగురు నిందితులు వారిని అడ్డగించి మరో ముగ్గురికి సమాచారం అందించి అక్కడికి పిలిపించుకొని బాధిత మహిళతో ఉన్న వ్యక్తిని కట్టేసి వివాహితపై ఏడుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బెదిరించడంతో ఏమి చేయలేక బాధిత మహిళ కుటుంబ సభ్యులతో అక్కడినుండి వారి ఇంటికి వెళ్లిపోయిందని ఎస్పీ పేర్కొన్నారు, ఈ ఘటన పై సోమవారం సదరు మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ ఈ విషయాన్ని సిఐ నాగార్జున, డిఎస్పి వెంకటేశ్వర్లకు చేరవేశారని, వారు వెంటనే స్పందించి ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అత్యాచారం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగిందని, కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించినట్లు ఎస్పీ పేర్కొన్నారు, వివాహిత మహిళలు, ప్రేమ జంటలను టార్గెట్ చేస్తూ నిందితులు ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారని ఎస్పీ వెల్లడించారు, ఏడుగురు నిందితులలో ఇద్దరు వివాహితులని మరో ఐదుగురికి వివాహం కాలేదని ఎస్పి తెలిపారు, ఈ ఘటనపై ప్రభుత్వం, డిజిపి ఎప్పటికప్పుడు కేసును పర్యవేక్షణ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు, నిందితులందరు 22 నుండి 28 ఏళ్ల మధ్య వయసులో ఉన్నారని, బాధిత మహిళ ప్రస్తుతం ఆరోగ్యంగా, సురక్షితంగా ఉందని ఆమెకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉందని పేర్కొన్నారు, ఈ కేసులో సిసి ఫుటేజీ మొబైల్ డాటా సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు, ఈ కేసును త్వరగా చేదించిన కల్వకుర్తి డివిజన్ పోలీసులను ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ అభినందించారు, ఈ విలేకర్ల సమావేశంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ లు నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సైలు మాధవరెడ్డి, కృష్ణదేవ, కురుమూర్తి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులర్పించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. జిల్లా గౌడ సంఘం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యాడ్ సమీపంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు మల్లయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి పకీరయ్య గౌడ్, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజా నదీమ్ అలీ అఫ్సర్ ,సహాయ సంక్షేమ అధికారి ఆర్ . శ్రీరామ్ తో పాటు గౌడ సంఘం నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు నాగరాజుగౌడ్ ,బాలా గౌడ్ ,సత్యం గౌడ్ ,మాజీ జెడ్పిటిసి ఎంపీపీలు నారాయణ, గౌడ్ పెంటయ్య గౌడ్ ,నాగేంద్ర గౌడ్, మహిళా నేతలు ప్రగతి ,జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హబీబుర్రహ్మాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో దిద్ద బండ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం స్వామివారికి వేద పండితులచే సుప్రభాత సేవ సహస్రనామ పూజలు హెూమాలు విగ్రహ పంచామృత స్నానం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందు మాంబల వార్షిక కళ్యాణోత్సవం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముత్యాల విష్ణువర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ గున్నా శ్రీనివాస్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండ్ల గిరిక పోటీలను ప్రారంభించిన సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం ఎలిగండ్ల గ్రామంలో రైతులను ఉత్సాహవంచాలని సంకల్పంతో సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్ రెడ్డి ఎద్దుల బండ్ల గిరక పోటీలను ప్రారంభించడం జరిగింది. మొత్తం 14 జతల ఎడ్లు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో మొదటి బహుమతిగా గెల్పొందిన అమీర్ కు 10 తులాల వెండి కడియం ద్వితీయ బహుమతికి ఐదు తులాల వెండి కడియం తృతీయ బహుమతి మూడు తులాల వెండి కడియం అందజేశారు. గ్రామ ప్రజలు రైతులు సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డికి సన్మానించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757